సాక్షి

డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

ఆదివారం । 26 । నవంబర్ । 2023



అన్నదానానికి విరాళం

అయినవిల్లి: విఘ్నేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి చిట్టూరి ఇంద్రనీల్ (కాకినాడ) శనివారం రూ.50 వేల విరాళం సమర్పించారు.



వెంకన్న సన్నిధి.. భక్తజనజలధి

ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తజనసాగరమే అయ్యింది.

8లో

డెల్టా కాలువలకు యథావిధిగా నీరు



ధవళేశ్వరం: డెల్టా కాలువలకు శనివారం 6 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. తూర్పు డెల్టాకు 600, మధ్య డెల్టాకు 1,400, పశ్చిమ డెల్టాకు 4 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులుగా కొనసాగుతోంది.

న్యూస్‌రీల్

మినీ జాబ్‌మేళాకు 126 మంది హాజరు

ముమ్మిడివరం: ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యాన జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీసెస్ ద్వారా స్థానిక ఉషా కిరణ్ ఐటీఐలో శనివారం మినీ జాబ్‌మేళా నిర్వహించారు. వివిధ పోస్టుల భర్తీకి ఐదు సంస్థల ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొన్నారు. 126 మంది నిరుద్యోగులు హాజరు కాగా, వీరిలో 53 మంది తదుపరి దశకు ఎంపికయ్యారని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఇ.వసంతలక్ష్మి తెలిపారు. నేషనల్ కెరీర్ సర్వీసెస్ ద్వారా ప్రాంతీయ, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగావకాశాలు పొందవచ్చని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ముమ్మిడివరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో స్కిల్ హబ్‌ల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రెండో దశ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోక్‌మాన్ శనివారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఈ శిక్షణకు అమలాపురం, పి.గన్నవరం, రామచంద్రపురం నియోజకవర్గాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమల సహకారంతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. మూడు నియోజకవర్గాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ తారక్‌ను 86396 50329, పి.గన్నవరం కో ఆర్డినేటర్ ప్రసాద్‌ను 77801 32656, రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ రఘువర్మను 99484 04165 మొబైల్ నంబర్లలో సంప్రదించాలని లోక్‌మాన్ సూచించారు.

బాలబాలాజీ స్వామికి రూ.3.26 లక్షల ఆదాయం

మామిడికుదురు: పవిత్ర కార్తిక మాసం కావడంతో అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి ఆలయానికి శనివారం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రాక మొదలవడంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. పావన వైనతేయ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారికి ముడుపులు, మొక్కుబడులు చెల్లించారు. ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి, కోరిన కోర్కెలు నెరవేర్చాలంటూ స్వామివారిని వేడుకున్నారు. వేకువజామున వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. స్వామి సన్నిధిలో నిర్వహించే హోమం వైభవంగా జరిపించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.3.26 లక్షల ఆదాయం సమకూరింది. లడ్డూ ప్రసాదం, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.2.43 లక్షలు, నిత్యాన్నదానానికి విరాళాలుగా రూ.83,340 చొప్పున వచ్చాయి. స్వామివారిని 4,591 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 3,624 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఈఓ జి.శ్రీదేవి, ట్రస్టు బోర్డు సభ్యులు పర్యవేక్షించారు.

28న నిధి ఆప్‌కే నిఖత్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో ఈ నెల 28వ తేదీ ఉదయం 9 గంటలకు నిధి ఆప్‌కే నిఖత్ – డిస్ట్రిక్ట్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ వైడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో ధవళేశ్వరం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్, రాజమహేంద్రవరం మల్లయ్యపేట పేపరు మిల్లు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి యానాం వెంకటసాయి పాలిమర్స్, కాకినాడ జిల్లాకు తుని ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. అడ్వాన్సులు, మోసాలు, కేవైసీ నేపథ్యంలో దీనిని నిర్వహిస్తున్నామని తెలిపారు. పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు, కొత్తగా చేరిన ఎస్టాబ్లిష్‌మెంట్లు ఈ అవుట్ రీచ్ ప్రోగ్రామ్‌ను వినియోగించుకోవాలని శ్రీనివాస్ కోరారు.



ప్రభం'జనం': తుని సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకంలో ఓ భాగం



సభలో ప్రసంగిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు. వేదికపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు

జనతాండవం

తాండవ– ఓ చిన్నపాటి ఏరు. కానీ, వరదల వేళ ఇరుతీరాలనూ ఒరుసుకుంటూ ఉరకలెత్తడమే కాదు.. ఒక్కోసారి ఎత్తుగా ఉన్న వంతెనలపై నుంచి కూడా పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంది. ఈ ఏటి ఒడ్డున ఉన్న చిన్న పట్టణం తుని. చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపార కేంద్రం. నిత్యం వందల సంఖ్యలో అనేక మంది ఇక్కడకు వస్తుంటారు. కానీ, వరదల వేళ వెల్లువెత్తిన తాండవా నదిలా.. శనివారం ఒక్కసారిగా భారీ జనప్రవాహం ఉత్తుంగతరంగమై తుని పట్టణంలో ఎగసింది. వైఎస్సార్ సీపీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభకు ప్రజలు.. ప్రభంజనంలా.. ఉరకలెత్తే ఉత్సాహంతో కదలి వచ్చారు. సామాజిక సాధికారతను ఆచరణలో చూపి, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలూ కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు 'జై' కొట్టారు. 'మళ్లీ జగనే సీఎం' అంటూ దిక్కులన్నీ ప్రతిధ్వనించేలా ముక్తకంఠంతో నినదించారు.

- ప్రభంజనంలా సామాజిక సాధికార బస్సు యాత్ర
- హోరెత్తిన 'జై జగన్' నినాదాలు
- తునిలో సామాజిక సాధికార బస్సు యాత్ర సూపర్ సక్సెస్

సాక్షి ప్రతినిధి, కాకినాడ: తాండవ నదీ తీరాన సామాజిక చైతన్యం వెల్లివిరిసింది. గడచిన నాలుగున్నరేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించేందుకు శనివారం తునిలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర జనసునామీని తలపించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల ప్రజలు అసంఖ్యాకంగా తరలిరావడంతో తుని సామాజిక సాధికార బస్సు యాత్ర సూపర్ సక్సెస్ అయ్యింది. దీంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. బస్సు యాత్ర, నభూతో.. అనే రీతిలో సాగిన సభ.. ప్రతిపక్ష టీడీపీ నేతల గుండెల్లో రైళ్లు పరుగులెత్తించింది.

వెల్లువలా వచ్చిన పల్లె ప్రజలు

తుని ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యాన.. కోటనందూరు, తొండంగి, తుని రూరల్ మండలాల్లోని పల్లెల నుంచి బడుగు, బలహీన వర్గాల ప్రజలు వెల్లువలా ఉరకలెత్తుతూ సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలి వచ్చారు. బస్సు యాత్ర వెంట వేలాదిగా తరలివచ్చిన జనసందోహంతో తుని పట్టణానికి వచ్చే దారులన్నీ కిక్కిరిసిపోయాయి. కొట్టాం సెంటర్ వద్ద ప్రారంభమైన బస్సు యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. బస్సు యాత్ర ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరేసరికి మహిళలు ప్రత్యేకంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. శ్రీనివాస రోడ్డు, రైల్వే ఫ్లై ఓవర్, జీఎన్‌టీ రోడ్డు, బాప్టిస్ట్ చర్చి మీదుగా రాజా కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకూ బస్సు యాత్ర సాగింది. దారి పొడవునా బడుగు, బలహీన వర్గాల ప్రజలు, అభిమానులు వైఎస్సార్ సీపీ జెండాలు చేత పట్టి ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. పట్టణమంతా 'జై జగన్' నినాదాలతో హోరెత్తిపోయింది. కొట్టాం జంక్షన్ నుంచి సభ జరిగే రాజా కళాశాల క్రీడా ప్రాంగణం మధ్య దూరం కేవలం అర కిలోమీటరు. కానీ, ఆ అర కిలోమీటరు బస్సు యాత్రకే 45 నిమిషాలు పైగా సమయం పట్టింది. సభ ప్రారంభానికి రెండు గంటల ముందే ఆ ప్రాంగణంలోని గ్యాలరీలన్నీ జనంతో నిండిపోయాయి. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన సభ రాత్రి ఏడు గంటల వరకూ సాగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చేసిన మేలును మంత్రులు కూలంకషంగా వివరించారు. ఒకపక్క చీకటి పడుతున్నా లెక్క చేయకుండా మహిళలు వారి ప్రసంగాలను ఎంతో ఆసక్తిగా ఆలకించారు. తెల్లవారితే ఆదివారం కార్తిక పౌర్ణమి. మహిళలకు ఎంతో పవిత్రమైన రోజు. సాయంత్రం వరకూ ఉపవాస దీక్షలో ఉంటారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు చలిని సైతం లెక్క చేయకుండా సమావేశం ముగిసే వరకూ నేతల ప్రసంగాలను ఆద్యంతం ఆసక్తిగా ఆలకించారు. గత చంద్రబాబు పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం, అవమానాలను, నాలుగున్నరేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆ వర్గాలకు చేకూరిన మేలును మంత్రులు ఆకట్టుకునేలా వివరించారు.



ఉరకలెత్తుత్తిన మహిళా శక్తి: తుని వీధుల్లో మహిళల స్కూటర్ ర్యాలీ

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన పరిపాలన సంస్కరణలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వివరించగా, జనం శ్రద్ధతో ఆలకించారు.
- 'చంద్రబాబు ప్రభుత్వంలో నంబర్–2గా ఉన్న యనమల రామకృష్ణుడు సొంత యాదవ సామాజిక వర్గానికి ఏం చేశారో చెప్పగలరా?' అని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అన్నప్పుడు ఏమీ లేదంటూ మహిళలు పెద్ద పెట్టున నినదించారు.
- 'రామోజీ, ఏబీఎన్ రాధాకృష్ణ, టీవీ–5 నాయుడు, పవన్, లోకేష్‌తో పాటు అబద్ధమనే ఆరు తలలతో వస్తున్న చంద్రబాబు విషయంలో తస్మాత్ జాగ్రత్త' అంటూ రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేసిన ప్రసంగం సభికులను కట్టిపడేసింది. 'తునికి రాజా.. రాజా అంటే తుని' అంటూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దాడిశెట్టి రాజాను ప్రశంసలతో ముంచెత్తడంతో సభికులు ఒక్కసారిగా కేరింతలు కొట్టారు.
- టీడీపీ ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరించిన యనమల తీరును మంత్రులు సీదిరి అప్పలరాజు, మేరుగు నాగార్జున కడిగి పారేసినప్పుడు జనం చప్పట్లు కొడుతూ 'జై జగన్' అంటూ నినదించారు.
- ఈ సభలో కాకినాడ ఎంపీ వంగా గీత, వైఎస్సార్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెరికి కార్పొరేషన్ చైర్‌పర్సన్ పురుషోత్తం గంగాభవాని, తుని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ప్రగతిని కాంక్షించిన జగన్



బడుగు, బలహీన వర్గాల ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గుండెల్లో పెట్టుకున్నారు. ఆయన సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏకంగా నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. వారి ఉన్నతిని కాంక్షిస్తూ వేల కోట్ల రూపాయలు వెచ్చించారు. మీకు మంచి జరిగిందని భావిస్తేనే మా ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేసి ఆశీర్వదించండని ధైర్యంగా ప్రజలను అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.

– దాడిశెట్టి రాజా,
రోడ్లు, భవనాల శాఖ మంత్రి

కలసికట్టుగా బాల్య వివాహాల నిర్మూలన

- జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ విజ్ఞప్తి
- వివిధ మతాల పెద్దలతో సమావేశం

అమలాపురం రూరల్: ప్రభుత్వంలోని ఒక శాఖ ద్వారా మాత్రమే బాల్య వివాహాల నివారణ సాధ్యం కాదని, ఈ సాంఘిక దురాచార నిర్మూలనకు సమాజమంతా కలసికట్టుగా పని చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై జిల్లాలోని వివిధ మతాల పెద్దలతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చట్టరీత్యా బాల్య వివాహాలు నేరమని, వీటి నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల నుంచి డ్రాపౌట్ అయిన బాలికలకు బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్లనే ప్రభుత్వం వీరిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని, వారు తిరిగి చదువుకునేలా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్ల ద్వారా తల్లిదండ్రులను ప్రోత్సహిస్తోందని వివరించారు. వివాహాలు చేసేటప్పుడు, అమ్మాయి, అబ్బాయిల వయస్సు 18, 21 సంవత్సరాల కన్నా తక్కువగా ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మత సమావేశాలు, ప్రార్థనల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పురోహితులు పాస్టర్లు, ముస్లిం మత పెద్దలను జేసీ కోరారు. మత కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు స్త్రీ విద్యకు ప్రాధాన్యం ఇస్తున్న బాలికలను చదివించే కుటుంబాలు సాధిస్తున్న పురోగతిని ఉదాహరణగా చూపాలని కోరారు. బాల్య వివాహాల నిర్మూలనలో మత పెద్దలందరూ తమ వంతు పాత్ర పోషించాలని జేసీ నుపూర్ అజయ్ కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ జీవీ సత్యవాణి, జిల్లా దేవదాయ, ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కె.ప్రసాద్, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఐసీడీఎస్ సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నుపూర్ అజయ్

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు

అల్లవరం: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 17 రకాల సంక్షేమ పథకాలు అందిస్తోందని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ ఐఏఎస్ అధికారి శోభిత్ గుప్తా అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా అల్లవరం మండలం గోడిలంక సచివాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ రుద్రరాజు పవిత్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శోభిత్ గుప్తా మాట్లాడుతూ, అర్హత ఉండి సంక్షేమ పథకాలు వర్తించని వారిని గుర్తించి పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వివిధ పథకాలను వలంటీర్లు పారదర్శకంగా లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. తొలుత విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత వ్యవసాయ విధానం, ప్రస్తుత వ్యవసాయ విధానంపై లఘు నాటిక ద్వారా రైతులకు వివరించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం లబ్ధిదారులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణకుమారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, తహసీల్దార్ సాంబశివప్రసాద్, ఎంపీడీఓ కృష్ణమోహన్, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శోభిత్ గుప్తా


3 నుంచి గుంటూరులో అగ్రిటెక్ సదస్సు

అమలాపురం రూరల్: గుంటూరు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాంఫాంలో వచ్చే నెల 3 నుంచి ఐదో తేదీ వరకూ అగ్రిటెక్–2023 వ్యవసాయ సదస్సు, ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యాన జరిగే ఈ సదస్సులో వివిధ పంటలకు సంబంధించిన నూతన వంగడాలు, ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు, మెట్ట వ్యవసాయం, ఉద్యాన పంటల్లో నూతన యాజమాన్య పద్ధతులు, పాడి, చేపలు, సూక్ష్మ నీటి వినియోగం, రైతు శాస్త్రవేత్తలతో ముఖాముఖీ ఉంటాయి.

అలాగే ప్రైవేటు కంపెనీల ప్రదర్శన, ఔత్సాహికుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వ్యవసాయంలో యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై వివరిస్తారు. ఇంకా పలు అంశాలపై వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తారు. రైతులు, మహిళలు, యువత, రైతుసంఘాలు, సంస్థలు, ఇన్‌పుట్ డీలర్లు, విద్యార్థులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ఈ సదస్సులో పాల్గొనాలని జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ బి.భవాని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మొదటి వారంలో నారుమళ్లు వేసుకోవాలి

అమలాపురం రూరల్: వచ్చే నెల మొదటి వారంలో అమలాపురం సబ్ డివిజన్ పరిధిలోని రైతులు నారుమళ్లు వేసుకోవాలని, ఆ నెలాఖరుకు నాట్లు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు సూచించారు. సబ్ డివిజన్‌లోని రైతుభరోసా కేంద్రాల (ఆర్‌బీకే) ఉద్యోగులతో కామనగరువు–1 ఆర్‌బీకేలో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. వెదజల్లే పద్ధతి పాటిస్తే డిసెంబర్ 21లోగా పూర్తయ్యేలా చూడాలని ఆర్‌బీకే సిబ్బందికి సూచించారు. సార్వా కోతలు ఆలస్యమై, త్వరగా నారుమడులు వేసుకోలేని వారు.. అదే గ్రామంలో ముందుగా కోతలు పూర్తయిన రైతుల పొలాల్లో 5 నుంచి 10 మంది కలసి నారు వేసుకోవాల్సిందిగా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారని తెలిపారు. సార్వా పంట వేయలేని రైతులు కూడా త్వరితగతిన నారుమడులు వేసుకునేలా చూడాలన్నారు. రబీకి అవసరమైన విత్తనాలు, ఎరువులు ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. నానో యూరియా, నానో డీఏపీ వాడుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. రబీ సాగుకు కాలువ నీటిని మార్చి 31 నాటికి నిలిపివేస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ కాల పరిమితి గల రకాలు సాగు చేయాలని అన్నారు. వీలైనంత వరకూ దీర్ఘకాలిక రకాలైన బొండాలు వేసుకోవద్దని బోసుబాబు స్పష్టం చేశారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎంఏ షంషి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వులు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ రావులపాలెం.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 22.11.2023 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకొనబడిన తేది
1) కరుటూరి రవి ప్రసాద్, తండ్రి. సుబ్బారావు, డి.నెం.2-4/1, జెడ్ పి వీధి, అంకంపాలెం-533236, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. 2) కరుటూరి సుజాత, భర్త. సుబ్బారావు, డి.నెం.2-4/1, జెడ్ పి వీధి, అంకంపాలెం-533236, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. 3) దొడ్డపనేని రామ జానకి మంగాయమ్మ, భర్త. ప్రభాకర రావు, డి.నెం.2-71/4, పోస్ట్ ఆఫీస్ దగ్గర, కట్టుంగ-533235, ఆత్రేయపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RVPLMTF2103110001 కు రూ.54,12,473/- (అక్షరాల యాభై నాలుగు లక్షల పన్నెండు వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది.03.07.2023	22.11.2023

కరుటూరి రవిప్రసాద్, తండ్రి. సుబ్బారావు గారు తనఖా చేసిన రిజిష్టర్డ్ దస్తావేజు నెం.426/2021 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ. ఆత్రేయపురం

ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.641/2020 ప్రకారం ఆస్తి) : తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం సబ్-జిల్లా, నార్కేడిమిల్లి గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.153/4సి ప్రకారం మొత్తం విస్తీర్ణం ఎకరా 0.18 సెంట్లులోని ఉత్తరం వైపున విస్తీర్ణం ఎకరా 0.08 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.154/1ఎ నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 2.34 సెంట్లులోని ఉత్తరం వైపున విస్తీర్ణం ఎకరా 0.25 సెంట్లు మొత్తం ఎకరా 0.33 సెంట్లు 1597.2 చ॥గ॥లు లేదా 1335.462 చ॥మీ॥లు దగ్గరలో గల డి.నెం.2-11 లోని కలదు. హద్దులు : తూర్పు : పిడబ్ల్యూడి రోడ్డు, దక్షిణం : చిన్నం రాములక్ష్మి గారి భూమి, పడమర : చిన్నం రాములక్ష్మి గారి భూమి, ఉత్తరం : ఇరిగేషన్ చానెల్.

ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.642/2020 ప్రకారం ఆస్తి) : తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం సబ్-జిల్లా, నార్కేడిమిల్లి గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.153/2సి ప్రకారం మొత్తం విస్తీర్ణం ఎకరా 4.90 సెంట్లులోని దక్షిణం - తూర్పు కార్నర్ వైపున విస్తీర్ణం ఎకరా 0.54 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.153/4ఎ నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 0.30 సెంట్లులోని దక్షిణం వైపున విస్తీర్ణం ఎకరా 0.13 సెంట్లు మొత్తం ఎకరా 0.67 సెంట్లులోని పడమర వైపున విస్తీర్ణం 2185.55 చ॥గ॥లు లేదా 1827.33 చ॥మీ॥లు. హద్దులు : తూర్పు : సత్య ఫిల్లింగ్ స్టేషన్ ESSAR బంక్, దక్షిణం : ఇరిగేషన్ ఛానెల్, పడమర : మేక సూర్య తేజ గారి భూమి, ఉత్తరం : మేక సూర్య తేజ గారి భూమి.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

తేది : 22.11.2023, స్థలం : రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై, తేది.9-11-2022 యొక్క ఉత్తర్వులు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము మరియు బ్రాంచ్ ఆఫీస్ రావులపాలెం.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 22.11.2023 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకొనబడిన తేది
1) ముత్యాల శ్రీనివాస రావు, తండ్రి. కొండయ్య నాయుడు, అక్వా & కోకోనట్ బిజినెస్, డి.నెం.3-118, తోట మెరక, గోగన్నమఠం-533248, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా. 2) ముత్యాల రమాదేవి, భర్త. శ్రీనివాస రావు, హౌస్ వైఫ్, డి.నెం.3-118, తోట మెరక, గోగన్నమఠం-533248, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా. 3) ఆకుల వెంకట మురళీ కృష్ణ మోహన్, తండ్రి. సత్యనారాయణ, కోకోనట్ బిజినెస్, డి.నెం.1-101, రామాలయం దగ్గర, ఎ వి గ్రూప్, మోరిపోడు, సఖినేటిపల్లి-533250, తూర్పు గోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RVPLMTF1905300001 కు రూ.71,25,594/- (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) డిమాండ్ నోటీసు తేది.29.07.2023	22.11.2023

ముత్యాల శ్రీనివాస రావు, తండ్రి. కొండయ్య నాయుడు గారు తనఖా చేసిన రిజిష్టర్డ్ దస్తావేజు నెం.1123/2019 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ. మామిడికుదురు

ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.1112/2006 ప్రకారం ఆస్తి) : తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-జిల్లా, గోగన్నమఠం గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు జిరాయితీ తడి భూమి ఆర్.ఎస్.నెం.195/4 ఉప-విభజన తరువాత ఆర్.ఎస్.నెం.195/4-ఎ ప్రకారం విస్తీర్ణం ఎకరా 0.38 సెంట్లు లేదా 0.153 హెక్టార్లులోని భూమి. హద్దులు : తూర్పు : వల్లె అనంత లక్ష్మి మరియు అల్లు రమేష్ గార్ల భూమి, దక్షిణం : సర్కారు చెరువు భూమి, పడమర : పెద్దేటి దుర్గ శ్రీ లక్ష్మి గారి భూమి, ఉత్తరం : ముత్యాల సత్యనారాయణ సోదరులు యొక్క భూమి.

ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.2082/2015 ప్రకారం ఆస్తి) : తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-జిల్లా, గోగన్నమఠం గ్రామ పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.195/3 ప్రకారం మొత్తం విస్తీర్ణం ఎకరా 0.54 సెంట్లులోని ఉప-విభజన చేసిన తరువాత ఆర్.ఎస్.నెం.195/3-బి ప్రకారం విస్తీర్ణం ఎకరా 0.44 సెంట్లులోని ఎకరా 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గ॥లులోని స్థలం. హద్దులు : తూర్పు : పంచాయితీ రోడ్డు, దక్షిణం : చేట్ల పెద్దిరాజు గారి భూమి, పడమర : ముత్యాల శ్రీనివాస రావు గారి భూమి, ఉత్తరం : అల్లు యేసు బాబు గారి భూమి.

సాధారణ ప్రజానీకమంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క ముందస్తు లిఖిత పూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరపరాదు/అన్యాక్రాంతం చేయరాదు.

తేది : 22.11.2023, స్థలం : రాజమండ్రి — సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పండగలా సామాజిక సాధికార బస్సు యాత్ర

- దీనిపై దేశవ్యాప్తంగా చర్చ
- రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు. చిత్రంలో మంత్రులు మేరుగు నాగార్జున, చెల్లుబోయిన వేణు, దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత

తుని రూరల్: రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర పండగలా జరుగుతోందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖలు, కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాకినాడ జిల్లా తునిలో శనివారం జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంత్రులు మేరుగు నాగార్జున, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజాతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకూ అణగారిన వర్గాల బాధలు విన్నవారే లేరని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందని, సామాజిక న్యాయం సాకారమైందని అన్నారు. ఈ యాత్రలకు జనం నుంచి అపూర్వ స్పందన వస్తోందని, దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని చెప్పారు. ఇప్పటి వరకూ 50 శాతం వరకూ సామాజిక సాధికార బస్సు యాత్రలు జరిగాయన్నారు. ఈ సభలు విజయవంతంగా జరుతున్నప్పటికీ సమావేశానికి ముందు, తర్వాత సభల ఫొటోలు తీసి, ఖాళీ కుర్చీలు చూపించేందుకు ఎల్లో మీడియా ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రజల్లో ఉన్న సానుకూల స్పందన ఏమిటో టీడీపీ నాయకులకు, ఎల్లో గ్యాంగ్‌కు అర్థమవుతోందని చెప్పారు.

ప్రజల గళమవుతున్నాం..

బీసీలపై దమనకాండ అంటూ టీడీపీ ఏపీ అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పుస్తకం విడుదల చేశారని, ప్రభుత్వంలో ప్రజల తరఫున తమ గొంతు వినిపించేందుకు రాజకీయాల్లోకి వచ్చామని మంత్రి అప్పలరాజు అన్నారు. చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు అచ్చెన్నాయుడు సిద్ధమా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎంత మంది బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారో చర్చిద్దామని అన్నారు. తీరప్రాంతంలో మత్స్యకారులకు టీడీపీ చేసిందేమిటని నిలదీశారు. తమ ప్రభుత్వం మత్స్యకారుల కోసం ఉప్పాడలో హార్బర్ నిర్మిస్తోందని, కాకినాడ పోర్టు ఆధునీకరణకు రూ.వందల కోట్లు ఖర్చు చేస్తోందని, కాకినాడ ఎస్‌ఈజెడ్ నిర్మాణ దశలో ఉందని చెప్పారు. వైఎస్సార్ చేయూత పథకం ఎంతో మంది మహిళలకు ఆర్థిక భరోసా నిస్తోందని చెప్పారు. వైఎస్సార్ చేయూతతో ఒక్కో మహిళకు రూ.75 వేల చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నరేళ్లలో రూ.4,500 కోట్లు అందాయని గుర్తు చేశారు.

రాజకీయాలు పనికిమాలిన పనులకు కాదు

రాజకీయాల్లోకి వచ్చేది ప్రజల ఆస్తులను దోచుకోవడానికి, పనికిమాలిన పనులు చేయడానికి కాదని మంత్రి అప్పలరాజు హితవు పలికారు. 'ఉత్తరాంధ్ర అవసరాలను చంద్రబాబు కానీ, టీడీపీ నాయకులు కానీ ఎప్పుడైనా గుర్తించారా? టీడీపీ అమలు చేసిన ఆదరణ పథకం ఉత్తరాంధ్ర ప్రజల వలసలను ఏనాడైనా ఆపగలిగిందా? ఈ పథకం వలన ఒక్కరైనా బాగుపడ్డారా? బీసీలను అవమానపరిచేందుకే ఆదరణ పథకం పెట్టారు. కేబినెట్‌లో ఒక్క మైనార్టీకి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. బీసీలు జడ్జీలు కాకూడదని, ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అని అవహేళన చేసిన చంద్రబాబు లాంటి నీచమైన నాయకుడు మరొకరు ఉండరు' అని దుయ్యబట్టారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌దేనని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా ప్రజలకు రూ.2.38 లక్షల కోట్ల మేర లబ్ధి చేకూర్చారన్నారు. విలేకర్ల సమావేశంలో కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రాష్ట్ర పెరిక, ఎస్సీ కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు పురుషోత్తం గంగాభవాని, పెదపాటి అమ్మాజీ పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధి.. భక్తజనజలధి

- వాడపల్లి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు
- మార్మోగిన గోవిందనామోచ్చారణ



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి



భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తజనసాగరమే అయ్యింది. పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకుని స్వామివారి దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారికి మొక్కుబడులు, తలనీలాలు సమర్పించి, కానుకలు సమర్పించారు. ఏడు శనివారాల ప్రదక్షిణలు మొక్కుకున్న భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భారీ క్యూలలో వేచి ఉండి మరీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో గోవిందనామోచ్చారణతో ప్రతిధ్వనించింది. స్వామివారిని అర్చకులు డ్రాగన్, కమలా పండ్లు, సుగంధభరిత పుష్పమాలికలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేలాది మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు పర్యవేక్షించారు. ప్రత్యేక దర్శనాలు, అన్నప్రసాద విరాళాలు, సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయం, విరాళాలు, ఆన్‌లైన్ ద్వారా స్వామివారికి రూ.35,48,063 ఆదాయం సమకూరిందని ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

శనైశ్చరా.. పాహిమాం..

- మందపల్లికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- రూ.14,77,106 లక్షల ఆదాయం

కొత్తపేట: త్రయోదశి తిథితో కూడిన శనివారం.. శని త్రయోదశి పర్వదినం సందర్భంగా మందపల్లిలోని ఉమా మందేశ్వర (శనైశ్చర) క్షేత్రానికి సుమారు 20 వేల మంది భక్తులు తరలివచ్చారు. ఈ నెలలో 11వ తేదీన అమావాస్య ముందు, 25న పౌర్ణమి ముందు శని త్రయోదశి పర్వదినాలు వచ్చాయి. జాతకంలో శని మహాదశ, అష్టమ శని, అర్ధాష్టమ శని నడుస్తున్న వారు శని త్రయోదశి నాడు శనైశ్చరునికి పూజలు, తైలాభిషేకాలు చేస్తే దోషం తొలగిపోతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో ఈ శనైశ్చర క్షేత్రానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం, వెలుపల, వెనుకన పూజల ప్రాంగణంలో అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తైలాభిషేకం, దర్శనానికి భక్తులు బారులు తీరారు. తైలాభిషేకాలు, ప్రత్యక్ష సేవల ద్వారా రూ.10,00,626, ఆన్‌లైన్ పరోక్ష పూజల ద్వారా రూ.4,76,480 కలిపి మొత్తం రూ.14,77,106 ఆదాయం సమకూరిందని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, ఈఓ విజయలక్ష్మి తెలిపారు. శనైశ్చర స్వామిని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు జరిపించారు. దర్శనానంతరం ఆయనను పండితులు ఆశీర్వదించారు. స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు. భక్తులకు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, దేవస్థానం ఈఓ కె.విజయలక్ష్మి ఆధ్వర్యాన సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఇతర దేవస్థానాల అధికారులు, సిబ్బంది కూడా ఇక్కడ విధుల్లో పాల్గొన్నారు. వానపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యాన వైద్య శిబిరం, రావులపాలెం సీఐ ఎన్.రజనీకుమార్ ఆధ్వర్యాన స్థానిక ఎస్సై వి.మణికుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.



శనైశ్చరునికి పూజలు చేయించుకుంటున్న భక్తులు

రత్నగిరిపై నేడు జ్వాలాతోరణం

- రేపు గిరి ప్రదక్షిణ, పంపా హారతులు
- విస్తృతంగా ఏర్పాట్లు



అన్నవరం: భక్తవరదుడైన సత్యదేవునికి కార్తిక పౌర్ణమి పర్వదినాన నిర్వహించే వైదిక కార్యక్రమాలు ఈసారి రెండు రోజులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది కార్తిక పౌర్ణమి ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకూ ఉండటమే ఇందుకు కారణం. ఆదివారం సాయంత్రం తొలి పావంచా వద్ద సత్యదేవుని జ్వాలాతోరణ మహోత్సవం, సోమవారం ఉదయం గిరి ప్రదక్షిణ, సాయంత్రం పంపా తీరంలోని పవర్ హౌస్ వద్ద పంపా హారతుల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

జ్వాలాతోరణ మహోత్సవం చేస్తారిలా..

ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారిని రత్నగిరి నుంచి ఊరేగింపుగా తొలి పావంచా వద్దకు తీసుకుని వస్తారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం పండితుల మంత్రోచ్చారణ నడుమ రోడ్డుకు అడ్డంగా ఎండు గడ్డితో కట్టిన తోరణానికి జ్వాల అంటిస్తారు. స్వామి, అమ్మవార్లను పల్లకీలో ఉంచి ఆ జ్వాలల దిగువ నుంచి మూడుసార్లు ప్రదక్షిణ చేయిస్తారు. స్వామివారితో పాటు భక్తులు కూడా ఆ జ్వాలల కింద నుంచి ప్రదక్షిణ చేస్తారు.

గిరి ప్రదక్షిణ జరుగుతుందిలా..

రత్నగిరి ఎక్కి తన దర్శనానికి రాలేని దీనులకు దర్శనమిచ్చేందుకు సాక్షాత్తూ ఆ సత్యదేవుడే దేవేరి అనంతలక్ష్మీ సత్యవతీదేవీ సమేతంగా రత్నగిరి దిగి వచ్చే మహోన్నత కార్యక్రమం స్వామివారి గిరి ప్రదక్షిణ. ఈ కార్యక్రమం సోమవారం ఉదయం 7 గంటలకు ఆరంభమవుతుంది. సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో తొలి పావంచా వద్దకు ఊరేగింపుగా తీసుకుని వస్తారు. అక్కడ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజల అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ కె.రామచంద్ర మోహన్‌లు కొబ్బరి కాయ కొట్టి, గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. దీనికి లక్ష మందికి పైగా భక్తులు వస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు వెంట రాగా సత్యదేవుడు, అమ్మవార్లను ఊరేగింపుగా సుబ్బరాయపురం, మెయిన్ రోడ్డు మీదుగా బెండపూడి సమీపంలోని పుష్కర కాలువ వద్దకు చేరుస్తారు. అక్కడ బెండపూడి గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం పుష్కర కాలువ పక్క నుంచి నడుస్తూ రత్నగిరి, సత్యగిరులను తొలిచి కొత్తగా నిర్మించిన రోడ్డు మీదుగా ఉదయం 11 గంటలకు పంపా తీరానికి సత్యదేవుని పల్లకీ చేరుకుంటుంది. గిరి ప్రదక్షిణలో సత్యరథం కూడా పాల్గొంటుంది. మార్గం మధ్యలో రెండుచోట్ల స్వామి, అమ్మవార్లు విడిది చేస్తారు. అక్కడ, పంపా తీరంలోని మండపంలో ప్రత్యేక పూజల అనంతరం తిరిగి రత్నగిరికి చేరుస్తారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల కోసం ఐదుచోట్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, పాలు, పండ్లు, మజ్జిగ, పులిహోర వంటివి పంపిణీ చేయనున్నారు. మంచినీటి సరఫరాకు కూడా ఏర్పాట్లు చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. భక్తులు అక్కడక్కడ విశ్రాంతి తీసుకోవడానికి కూడా ఏర్పాట్లు చేశారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ రామచంద్ర మోహన్ ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.